సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

బిజినేపల్లి, జూలై 22: బిజినేపల్లిలో సోమవారం నేతాజీ యువజన సంఘం భవన సమీపంలో బహుజన ఆరాధ్య దైవం సర్వాయి సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు గోరటి వెంకన్న, కూచకుళ్ల దామోదర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్వామి గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ బాల్‌రాజుగౌడ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, వెంకటరమణగౌడ్, సుదర్శన్‌గౌడ్, రాములు, శ్రీను, శివ, మల్లికార్జున్ పాల్గొన్నారు.

సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

- మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సైదులు గౌడ్

కల్వకుర్తి, జూలై 22 : మున్సిపల్ కార్యాలయంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్న మున్సిపల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ 21వ వార్డు కౌన్సిలర్ సైదులుగౌడ్ మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్‌కు ఫిర్యాదు చేశాడు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకానికి మున్సిపాలిటీలోని వివిధ కాలనీల్లో నివసిస్తున్న అర్హులు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యంతో చాలా మంది అర్హులకు గృహజ్యోతి పథకం అమలు కావడంలేదని వినతిలో సైదులు గౌడ్ ఆందోళన వ్యక్తం చేశాడు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవడమే కాకుండా, అర్హులైన వారికి గృహజ్యోతి పథకం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ప్రైవేట్‌కు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాలు నడపాలి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు

అచ్చంపేటటౌన్, జూలై 22 : పట్టణంలోని సాయినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట' ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కౌన్సిలర్ రమేశ్, వెంకటేశ్, ఏసీడీపీవో కమల, సూపర్‌వైజర్లు విజయమణెమ్మ, రాజేంద్ర, స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్లు సంధ్య, సుగుణ, భారతి, చంద్రకళ, విజయ, కవిత, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రుణమాఫీకోసం రైతుల పడిగాపులు

పెద్దకొత్తపల్లి, జూలై 22: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయడంతో రైతులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పడిగాపులు కాస్తున్నారు. రుణమాఫీ కానీ రైతులు బ్యాంకుల చుట్టూ, సంబంధిత రైతు వేదికల వద్ద ఏవోల దగ్గర క్యూ కడుతున్నారు. ఇప్పటి వరకు మొదటి విడతలో మండలంలో 3 వేల 987 మందికి లక్ష రుణమాఫీ కాగా, మిగతా అర్హులైన రైతులకు రెండో విడతలో రుణమాఫీ వస్తుందని రైతులకు సంబంధిత అధికారులు తెలియజేస్తుండడంతో రైతులు లబోదిబోమంటూ ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజా సమస్యలపై సర్వే

సమస్యలను తెలుసుకుంటున్న నర్సింహ

కోడేరు, జూలై 22 : మండలంలోని జనుంపల్లి గ్రామంలో సీపీఎం కోడేరు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రజాసమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీళ్లు నిలిచి దుర్వాసన వస్తున్నదని గ్రామస్తులు తెలిపారు. నాలుగు నెలలుగా వీధి దీపాలు లేక ప్రజలు చీకటిలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు శివశంకర వరప్రసాద్, రామస్వామి, నాగరాజు, శివ, మహేందర్, శ్రీను పాల్గొన్నారు.

వనమహోత్సవ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- సమావేశంలో కలెక్టర్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, జూలై 22 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ తమకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో వనమహోత్సవంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాకు నిర్దేశించిన 40 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని జూలై 31వ తేదీ నాటికి పూర్తి చేయాలని ప్రతి డిపార్ట్‌మెంట్‌కు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటి వాటికి జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో అధికారులు, ఆయా శాఖలకు వనమహోత్సవంలో నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంలో జిల్లాస్థాయి అధికారులు తమ శాఖ ఆధ్వర్యంలో ఎన్ని మొక్కలు నాటారనే విషయాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా ఎన్ని మొక్కలు నాటారు. వాటి పరిస్థితి ఎలా ఉందనే విషయాలను కూడా శాఖల వారీగా తెలుసుకున్నారు. జిల్లాలోని ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, హాస్టళ్లు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో, దేవస్థాన భూముల్లో, నీటి కాల్వల వెంబడి అధిక మొత్తంలో విరివిగా మొక్కలను నాటాలన్నారు. మొక్కలు నాటడంతోనే సరిపోదని, వాటిని సంరక్షించాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో అవసరమైన పండ్ల మొక్కలను ఆయా నర్సరీల నుంచి అందించి వాటిని నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామరాజు, అటవీశాఖాధికారి రోహిత్‌గోపిడి, జెడ్పీ సీఈవో గోపాల్, డీఆర్‌డీఏ చిన్న ఓబులేషు, డీపీవో కృష్ణ తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాలబాలికలకు విముక్తి కల్పించాలి

జిల్లాలోని 88 చెంచు పెంటల్లోని వివిధ రకాల పనులు చేస్తున్న చెంచు బాలబాలికలను గుర్తించి వారిని బడుల్లో చేర్పించి, మెరుగైన విద్యను అందించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ సీతారామారావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోహిత్ గోపిడితో కలిసి బడీడు చెంచు పిల్లలను పనుల నుంచి విముక్తి కల్పించి, మెరుగైన విద్యను అందించేందుకు స్త్రీ శిశు సంక్షేమ, లేబర్, ఐటీడీఏ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చెంచు పెంటల్లో నివసిస్తున్న చెంచు పిల్లలను వివిధ రకాల పనుల్లో పనిచేయిస్తున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చెంచు పిల్లలతో పనిచేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమ, సాంస్కృతిక సారథి కళాకారులతో అన్ని చెంచు పెంటల్లో నివసిస్తున్న చెంచు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, వారిని చైతన్య పరిచి అనువైన పాఠశాలల్లో నమోదు చేయించేలా కృషి చేయాలని సంబంధిత శాఖాధికారులకు సూచించారు. అనేక మంది చెంచు బాలలు పాఠశాలలకు దూరమై బాలకార్మికులుగా దుర్భర జీవితాలను గడుపుతున్నారనే సమాచారం తన దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. లేబర్ చట్టాలతోపాటు ముష్కాన్ చట్టాలను అవలంభించి చెంచు బాలబాలికలను పనుల నుంచి విముక్తి కల్పించి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసేలా అధికారులు కృత నిశ్చయంతో కృషి చేయాలన్నారు. అనంతరం ముస్కాన్ ద్వారా నిర్వహించే కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమాధికారి రాజేశ్వరి, జిల్లా లేబర్ అధికారి రాజ్‌కుమార్, చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణ్‌రావు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీశైలంగౌడ్‌తోపాటు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజ ల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదులను ఒకటికి రెండు సార్లు చదివి ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయవద్దని సూచించారు. సోమవారం 74 ఫిర్యాదులు కాగా అందులో వ్యక్తిగత సమస్యలు, భూసంబంధిత సమస్యలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, హాస్టల్ సీట్లు తదితర సమస్యలపై ఉన్నాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో గోపాల్‌నాయక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్‌తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

లక్ష్మమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల

వంగూరు, జూలై 22 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు వేనేపల్లి గణేశ్‌రావు తల్లి లక్ష్మమ్మ ప్రథమ వర్ధంతిని వంగూరు గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, మాజీ ఎంపీ రాములు హాజరై ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. వారి వెంట నాయకులు కృష్ణారెడ్డి, ఆనంద్‌రెడ్డి, పండిత్‌రావు, అల్వాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సురేందర్, రాజు ఉన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న మట్టిమిద్దెలు

కొల్లాపూర్, జూలై 22: మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మట్టి మిద్దెలు కూలుతున్నాయని సోమవారం రెవెన్యూ కార్యాలయంలో బాధితులు ఫిర్యాదు చేశారు. కొల్లాపూర్ పట్టణంలోని 11వ వార్డులో మట్టి మిద్దె కూలినట్లు బాధితుడు ఆర్ఐ గోవింద్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేసి ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని పలు గ్రామాల నుంచి కూడా ఫిర్యాదులు వచ్చినట్లు ఆర్ఐ గోవింద్ రెడ్డి తెలిపారు.

మహిళ అదృశ్యం

ఊర్కొండ, జూలై 22 : మండలంలోని ముచ్చర్లపల్లిలో మహిళ అదృశ్యమైన ఘటన చోటుచేసుకున్నది. ఎస్సై వీరబాబు కథనం మేరకు ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన కొప్పుల మమత తండ్రి కొప్పుల బాలస్వామి, ఈనెల 13వ తేదీన హైదరాబాద్‌లో ఉన్న తన మేనమామ ఇంటికి వెళ్తానని ఇంటి నుంచి బయలుదేరింది. ఎంతకూ తిరిగి రాకపోవడంతో సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆదివాసీ విద్యార్థులకు దుస్తుల పంపిణీ

అచ్చంపేటటౌన్, జూలై 22 : అచ్చంపేట పట్టణంలోని శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలకు అనుబంధంగా నడుస్తున్న గిరిజన బాలుర హాస్టల్ విద్యార్థులకు సోమవారం పట్టణంలోని ఉట్ల కోనేరు ప్రాంతానికి చెందిన ఎస్.రాజు ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల దుస్తులు పంపిణీ చేశారు. సుమారు 50మంది విద్యార్థులకు అందజేశారు. సమాజంలో అందరిలాగే ఆదివాసీ పిల్లలు కూడా ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి ఎదగాలన్నారు. అంతేకాకుండా హాస్టల్‌లో ట్యూషన్ చెప్పడానికి వస్తున్న ఉపాధ్యాయుల జీతాల కోసం ప్రతి సంవత్సరం 5 నుంచి రూ.6 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల స్కూల్ ఫీజు కోసం రూ.50వేలు పాఠశాల యాజమాన్యానికి అందజేశారు.

కార్యక్రమంలో సహ ప్రధానాచార్యుడు క్రాంతి కుమార్, పాఠశాల కోశాధికారి భాస్కర్, సుధాకరయ్య, డాక్టర్ బాల్‌నారాయణ, వెంకటేశ్, సాధిక్, ఉదయకుమారి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు మంజూరు చేయాలి

అచ్చంపేటరూరల్, జూలై 22 : మండలంలోని చెంచుపలుగుతండాకు పీఎన్ లక్ష్మాపూర్ గ్రామం నుంచి బీటీ రోడ్డును మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి తండాలో పర్యటించి ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2023 అక్టోబర్‌లో బీటీ రోడ్డు మంజూరై పనులను ప్రారంభించి బడ్జెట్ లేదనే సాకుతో నిలిపివేశారన్నారు. వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలన్నారు. ఈనెల 29వ తేదీన రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, అభిలేశ్, తండావాసులు పాల్గొన్నారు.

పాఠశాలలో తనిఖీలు

అచ్చంపేటరూరల్, జూలై 22 : మండలంలోని కిష్టాతండా, భగణపూర్, దండ్యాలంతండా, ఆంజనేయతండా, అక్కారం పాఠశాలలను సోమవారం ఐనోల్ కాంప్లెక్స్ జీహెచ్ఎం బాలస్వామి తనిఖీ చేసి ఎఫ్ఆర్ఎస్, మధ్యాహ్నభోజన పథకం, విద్యార్థుల, ఉపాధ్యాయుల పలు రికార్డులను పరిశీలించారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏ లోకి మర్చాలి

వెల్దండ జూలై 22 : ముదిరాజ్ కులస్తులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి మార్చాలని వెల్దండ ముదిరాజ్ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో వెల్దండ తాసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, వెంకటయ్య, శేఖర్, కృష్ణ, దేవేందర్ ఉన్నారు.

నూతన ఎస్సైకి ఘన సన్మానం

వెల్దండ జూలై 22 : మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కురుమూర్తిని సోమవారం మండలంలో పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఎస్సైని పూలమాల, శాలువాలతో సన్మానించారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దకొత్తపల్లి, జూలై 22: మండలంలోని రైతులు ఇటీవల కొత్త పాసు పుస్తకాలు పొందిన రైతులు ఆయా గ్రామాల్లోని రైతు వేదికల వద్ద రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏవో శిరీష తెలిపారు.

కోనేరు ఆధ్వర్యంలో వైద్య శిబిరం

అమ్రాబాద్, జూలై 22 : పదర మండలం మద్దిమడుగులో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో పదర పీహెచ్‌సీ వైద్యుడు సుధాకర్ సిబ్బందితో కలిసి సోమవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. అనంతరం చెంచు ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికి కావాల్సిన మందులు అందజేసి రక్తపరీక్షలను నిర్వహించారు. అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. పరిశుభ్రత ద్వారా దోమలు వ్యాప్తిచెందవని విషజ్వరాలకు దూరంగా ఉండడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కోనేరు సిబ్బంది బాలకృష్ణ, స్వాతి, ఆరోగ్య కార్యకర్తలు కృష్ణ, ఏఎన్ఎం సరోజ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలి

తిమ్మాజిపేట, జూలై 22 : టీజీబీసీఎల్ స్టాక్ పాయింట్‌లో పని చేసే హమాలీలకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెడు శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్టాక్ పాయింట్ వద్ద హమాలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల రక్షణ, వారి భవిష్యత్ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లిక్కర్ బీర్ బాటిళ్లు ఎత్తే క్రమంలో కార్మికులకు గాయాలు అవుతుంటాయని ఇందు కోసం వారికి బూట్లు, ఇతర రక్షణ పరికరాలు అందించాలని కోరారు. సమావేశంలో హమాలీ సంఘం నాయకులు వెంకటయ్య, ఆంజనేయులు, కృష్ణ, మధు, బాలయ్య, ఉదయ్, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లం నిల్వ ఉంచితే చర్యలు

అచ్చంపేటరూరల్, జూలై 22 : ప్రభుత్వం నిషేధించిన నల్లబెల్లం నిల్వ ఉంచినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని అచ్చంపేట ఎక్సైజ్ ఎస్సై సతీశ్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని రంగాపూర్‌లో సోమవారం ఎక్సైజ్ అధికారులు ఓ ఇంట్లో సుమారు 50 బస్తాల నల్లబెల్లం పట్టుకున్నారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్స్ ఆంజనేయులు, నవీన్, ఉషా పాల్గొన్నారు.

6వ వార్డులో అపరిశుభ్రత తిష్ట

కొల్లాపూర్, జూలై 22: పట్టణంలోని 6వ వార్డులో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని రోడ్లు ఆక్రమణకు గురవుతున్నట్లు బీఆర్ఎస్ నాయకుడు కట్టా శ్రీనివాసులు అన్నారు. సోమవారం కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డును పరిశీలించి వార్డులో రోడ్లు ఆక్రమణ గురికావడంతోపాటు రోడ్లపై చెత్తాచెదారం నిండిఉందన్నారు. వార్డులో చాలా మంది విష జ్వరాల బారినపడినట్లు తెలిపారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ స్పందించి వార్డులోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తి రూరల్, జూలై 22 : రెవెన్యూ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కల్వకుర్తి పట్టణ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి తాసీల్దార్ ఇబ్రహీం కోరారు. సోమవారం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా ప్రజల నుంచి ఒక్క వినతి కూడా అందలేదని తాసీల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు ఉన్నారు.

అథ్లెటిక్ పోటీల్లో కొలాపూర్ విద్యార్థికి బంగారు పతకం

విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల బృందం

కొల్లాపూర్, జూలై 22: ఈనెల 20వ తేదీన హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్రీయ మూడో చార్మినార్ చాలెంజ్ ఖేలో అథ్లెటిక్ చాంపియన్ షిప్ 2024 పోటీల్లో కిలోమీటరు పరుగు పందెంలో కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి అరవింద్ బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్ విద్యార్థిని అభినందించి ప్రోత్సాహకంగా నగదు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

గ్రామ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

కొల్లాపూర్, జూలై 22: కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ, గ్రామ కార్యదర్శి బత్తిని రాజు అన్నారు. సోమవారం రామాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శికి గ్రామంలో ఉన్న పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం లోపించందని, వర్షకాలం సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవి, కురుమయ్య, రామకృష్ణ, సుధాకర్, మంతయ్య ఉన్నారు.

బల్మూరులో..

బల్మూరు, జూలై 22 : మండలకేంద్రంలోని 6, 10వ వార్డుల్లోని సీసీ రోడ్లపై మట్టి ఉండడంతో పూర్తిగా బురదమయంగా మారాయని వెంటనే సమస్యను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం జీపీ కార్యాలయంలో కార్యదర్శి చందర్‌కు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అయన అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, మధు, మాసయ్య, వెంకటయ్య ఉన్నారు.

బిజినేపల్లిలో చోరీ

బిజినేపల్లి, జూలై 22 : బిజినేపల్లికి చెందిన ఓ వ్యక్తి ఇంట్లో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రానికి చెందిన శివాజీ ఆదివారం సాయంత్రం ఇంట్లో రూ.4.5 లక్షల ఉంచి బయటకు వెళ్లాడు. తిరిగి రాత్రి ఇంటికి వచ్చేసరికి గుర్తు తెలియని వ్యక్తులు కిటికీలు పగులగొట్టి నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. అదేవిధంగా వట్టెం గ్రామానికి చెందిన శ్రీను, చందర్, లక్ష్మీ కుటుంబాలకు చెందిన ఇండ్లలోనూ చోరీ జరిగినట్లు తెలిపారు. ఈనెల 20న హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇండ్లలో చోరీ జరిగినట్లు గుర్తించారు. శ్రీను ఇంట్లో 3 తులాల బంగారం, 24 తులాల వెండి, చందర్ ఇంట్లో 2 తులాల బంగారం, లక్ష్మి ఇంట్లో రూ.50 వేల విలువ గల ఆభరణాలు అపహరించినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి వెల్లడించారు.

ఘనంగా దాశరథి జయంతి

బిజినేపల్లి, జూలై 22: మండలంలోని గంగారం పాఠశాలలో ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీధర్, రాజారాంప్రకాశ్, మహమూద్, రాజప్ప, యాకూబ్‌అలీ, ఇందుమతి ఉన్నారు.

పాము కాటుకు చిన్నారి మృతి

చారకొండ, జూలై 22 : పాము కాటుకు గురై ఓ చిన్నారి మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి మండలంలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన ఎద్దుల యాదయ్య, సువర్ణ దంపతులకు ఇద్దరూ కూతుర్లు ఉన్నారు. పెద్ద కుతూరు రేణుక(4) ఇంటి ఆరుబయట ఆడుతుండగా ఆమె ఎడమ కాళ్లకు పాము కాటు వేసింది. గుర్తించిన తల్లిదండ్రులు చిన్నారిని కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. దవాఖానలో చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది.

సస్పెండ్ చేయాలి

అచ్చంపేటటౌన్, జూలై 22 : స్మిత సబర్వాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. దివ్యాంగులు మానసికంగా, శారీరకంగా ఎదుగుదల ఉండదని వీరు ఉన్నత పదవులకు అనర్హులని కించపరిచేలా మాట్లాడడం సరైందికాదన్నారు. ప్రభుత్వం ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

PUBLIC NOTICE

It is here by informed to General public , My Client MD Umar S/o MD Jahangeer, aged: 37 years, Occu; Business, R/o. H.No. 21-16/1, Katike Galli Kalwakurthy Town & Mandal, Nagarkurnool Dist, Telangana State is the owner & Possessor of Open Place of Dismantle House No. 21-57 an admeasuring 85 Sq.yards Situated at Kalwakurthy Town/Municipality Limits of Kalwa kurthy Mandal, Nagarkurnool Dist, Telangana State and on 20-06-2024 he lost / misplaced above Dismantle House Open Place Original Link Documents i.e, Registered Mortgage Deed vide Document No. 7244/2012 and Registered Mortgage Release Deed vide document No. 38572013, at Kalwakurthy Town while attending his bank work as such if anybody have seen or found the above mentioned documents the same may informed to the below address, the informer will get appropriate reward.

J. SHANKARAIAH, B.Com, L.L.B,
Advocate / Notary
Kalwakurthy Town & Mandal
Nagarkurnool Dist. TS
Cell No. 9394825107, 9110311077

ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల బృందం

కల్వకుర్తిరూరల్, జూలై 22 : కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్ఎం చిరంజీవి వెంకటరమణ ఆధ్వర్యంలో పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశా